


ఇది అబద్ధంకాదు జోక్ అంతకన్నా కాదు కేవలం నిజమే!

నాకు తెలుసు మీరు నమ్మరని మీరే కాదు — శైలజను తెలిసున్నవాళ్ళు ఎవరూ నమ్మరు—ఆమె ఏడ్చిందంటే—

అసలు నేనే నమ్మలేదు ఆమె కళ్ళలోంచి కారే కన్నీరు చూసికూడా నమ్మలేదు. ఆ వేళ ఏప్రిల్ ఫస్టేమోనని అనుమానించాను కాని అది ఏప్రిల్ నెలాకాదు. శైలజ నిజంగానే ఏడుస్తోంది.

మీరు నమ్మరు చిరాకు పడతారు. ఆవిడ ఏడిస్తే ఏడిసింది. అసలు నీయేడుపేమిటంటారు, అంతకన్నా ఏం చెయ్యగలరు మీరు? ఆడదాని నవ్వులో అమరలోకాలు సృష్టించుకుని అవకాశం దొరికితే ఎంగిలి చేసి ఎంజాయ్ చేయగలరుగాని — ఆ స్త్రీకీ హృదయం, కన్నీళ్ళూ, బాధా ఉంటాయని మీ కెలా తెలుస్తుంది?

అయినా అందరాడవాళ్ళూ ఏడిస్తే నేనిది చెప్పనే చెప్పను శైలజ ఏడిచింది కనుకే నాబాధ!

అసలీ శైలజ ఎవరు? ఎలా గుంటుంది??

అన్నట్టు మీకు తెలీదుకదూ — చెప్తాను వినండి చెవులతో కాదు — హృదయంతో వినండి మెదడుతో కాదు — మనసుతో ఆలోచించండి మీకు మాయా మాళవగౌడ కాని, హిందూస్తానీ కన్నడ కాని రాగాలు తెలుసా?

పోనీ చిత్రకారుడి చేతి వ్రేళ్ళు తెలుసా?

కరెక్టు! అలాగే పొడుగ్గా, నాజూగ్గా ఉంటుంది శైలజ

నల్లగా నడిచివచ్చే శిల్పంలా ఉంటుంది.

కొండవాగులా నడుస్తుంది

కత్తి అంచుమీద పదునులా చూస్తుంది.

ఉన్నట్టుండి తనచుట్టూ ఉన్నవాళ్ళంతా ఇంత వెధవలా అన్నట్టు మెడ వెనక్కి వాల్చి మరీ నవ్వుతుంది హేళనగా బిగ్గరగా!

ఆమె రోడ్డుమీద నడుస్తుంటే ఎవరూ యాక్సిడెంట్లు పాలవరు — కాని ఆమె అందంగానే ఉంటుంది ఆమె వెనుకపడ్డ వాళ్ళెవరూ యాక్సిడెంట్ పాలవకుండా ఉండరు. అప్పుడు ఆమె అందంగా ఉండదు!

* * *

సిటీలో ఎడ్యుకేషన్ బాగుంటుందనే దురభిప్రాయంతో పి యు సి, మొదలు ఫస్ట్ ఇయర్ అయ్యేవరకూ విజయవాడలో మామయ్య గారింటిదగ్గర ఉంటూ చదివాను, ఈలోపులో మామయ్య ఉద్యోగ రీత్యా మరో ఊరు బదిలీ కావడం — నేను మా స్వంత ఊళ్ళోనే సెకండియర్ డిగ్రీ లో

చేరడం జరిగాయి. నాకున్న సాహిత్య వ్యామోహంవల్ల స్టూడెంట్సులో కొందరి గానే గ్లామరు సంపాదించుకోగలిగాను. అప్పుడే చాలా మంది ఫ్రెండ్స్ అయ్యారు కూడాను.

సరిగ్గా నేను కాలేజిలో చేరుతూనే విన్న మొదటి మాట "శైలజ" !

అందుకనే ఆమెను ఎంతో పరీక్షగా చూశాను. మామూలుగానే ఉంది ఆమెకంత పాప్యులారిటీ ఎందుకో నాకు అర్థం కాలేదు.

బహుశా నల్లగా ఉండడం వల్లనా ! కాదు అంతకన్నా స్వచ్ఛమైన నలుపులు మా కాలేజీలో చాలా ఉన్నాయి. పోనీ బాగా పొడుగవడం వలనా ! అదీ కాదు అంతకన్నా పొడుగైనవాళ్ళు ఎందరో మహానుభావులు. అయితే ఏమిటి కారణం ఆమె పాప్యులారిటీకి అని చాలమందిని అడిగితే కొందర పనికి రావన్నారు.

ఒకరోజు

కాలేజీలు వదిలేసిన వేళ - కారాగారం లోంచి బయట పడ్డ ఉద్యమ నాయకుల్లా విద్యార్థులు ప్రపంచంలో పడే వేళ - ఓ వంక ఎండిపోయిన గడ్డిలాంటి గెడ్డాలూ, మీసాలూ ధరిస్తున్నందుకు బాధపడుతున్నా మరోవంక పువ్వుల్నీ, గాజుల్నీ మువ్వల గజ్జెలనీ చూసి బాధను మరచిపోయే కాలేజీ గ్రౌండ్స్‌లో పరుచుకున్న లాన్ మీద సూర్య కాంతి ఆనందాన్ని అభ్యసిస్తున్న వేళ - మరి కాస్సేపటికే కాలేజీ బిడ్డల్లేని గొడ్రాలిగా మారబోయే వేళ - చేతగానివాడి చేత సైతం అందంగా పాడించగలిగే ఆడపిల్లల వెనకాల ఆషక్ గీతాల పుస్తకాలు గలగల మంటున్న వేళ - అటుపోయే అమ్మాయిని చూసి డైరెక్ట్‌గా అడిగే దమ్ములేక "ఫస్ట్‌షోకి రాకూడదూ !" అని విద్యార్థులు శూన్యాన్ని అడుగుతున్న వేళ - ఆ రోజు క్లాసులో చివాట్లు పెట్టిన లెక్చరర్ కొలువిరి గొట్టాలా చేయివిరగొట్టాలా అనిభావిభారత పౌరులంతా ఏస్తున్నవే? మనియార్డరు రావడానికిచాలా టైమ్ ఉండడం వల్ల వాచీలూ, ఉంగరాలూ షూచీలకు పంపదల్చుకునే వేళ - ఆమె వస్తోంది. నాకు నేనే ఎటెన్షన్ చెప్పుకున్నాను ఆమె వస్తోంది.

"నిన్న రాత్రంతా నిద్ర పట్టలేదనుకో గురూ !"

"నీకు నిన్నే - నాకు నాల్రోజుల్నించి."

"మీరు నయం ! అసలు నిద్రేలేదు నాకు కునుకు పడుతుంది. అంతలోనే రెండు జెడలు - మల్లెపూల వంతెన - దానికి అవతలివైపు చంద్రబింబం నవ్వు - కలల్లోకి వచ్చి చచ్చిపోతున్నాననుకో "

ఇలాంటి వంది కైవారాలు చెబుతూ నరహరీ, పెడిబాబు లాంటి వంది మాగధులు వెనకేవస్తోంటే అదేదో పత్రికలో వేసే సంక్షిప్త నవలలా పొడుగ్గా (ఆ నవలంత ఛండాలంగా మాత్రంకాదు !) వస్తోంది శైలజ.

పక్క గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ ఆడుతున్నారు. ఆడేవాళ్ళలో పాడేవాళ్లుండడంతో ఒక ఆటక పాటకుడు పాట మొదలెట్టాడు.

"నింగిలో తారకలు నేలపై పెడతాను
కొండలైనా నేను పిండి చేసేస్తాను—"

అని పాడుతూ, బంతితో ఆడుతూ శైలజ మీదికి విసిరాడు (వాడిపిండాకూడు. వాడు విసరడమేమిటి? ఆ సడకకి మువ టపడి బంతే వెళ్ళి వుండాలి ఆమె దగ్గరికి !)

బంతి ఆమెకి తగిలింది. ఆమె చలించింది, బంతికేసి తీక్షణంగా చూసింది. బంతి భయపడుతూ కింపడి దొర్లిపోవడం మొదలెట్టింది శైలజ బంతిని ఆపింది. కుర్రాళ్ళు తమలోని ఒక మగజాతి తాలూకు ప్రాణి స్త్రీ జాతిపై చూపిన శౌర్యానికి మెచ్చుకుని నవ్వుతున్నారు

రెండు మీసాలు రెండు జెడల శైలజ

దిగిపోయాయి. రెండు శరీరాలూ బంతి కోసం వంగాయి (బంతి ఆమె కాళ్ళదగ్గ రుంది అందుని ఆమె కాళ్ళమీద పడాలని కూడా అయివుండొచ్చు )

కాని — అంతకుముందే వంగబోతున్న ప్రసాదరావు గారి దవడకు గాజులచేయి ఆదేశ మసడం, పక్కనున్న నారాయణరెడ్డి తెరుకునే లోగా సుంగలివాడి కత్తిగదుమ పెరుకునే రాయిలాంటి వాడి ముఖంమీద సృష్టి మొత్తంలోనే అత్యంత మధురమైన స్త్రీ కోలాహలం పడడం — ఏకకాలంలో జరిగాయి

నాకు మతిపోయింది మైగుడ్‌నెస్. ఎంత సాహసం! వంది మాగధులు బుద్ధిమంతుల్లా వాళ్ళను పట్టుకున్నారు నా కాళ్ళు అటు నడిచాయి

"కొండల్ని పిండి కొడతావేం కొండల్ని? మరోసారిలా ఒంగాలి చెబుతాను...."

"ఎయ్. ఏదో విసిరాడు — తగిలింది. అంతమాత్రానికే కొడతావా."

"పైగా తమ్మే సింది కూడానా!"

ఆమె తిట్టిపోస్తూ వాళ్ళ.

చుట్టుముట్టిన బ్రిటిష్ సైనికులమధ్య ఝాన్సీలా ఉంది శైలజ. వెనక వీపుకి వేలసిన బిడ్డని ముందు పెట్టుకున్నట్టుగా పుస్తకాలు!

సీరియస్‌గా కళ్ళు! అసహ్యంగా చూస్తున్న చూపులు!

"ఏదో ఆడపిల్లగదా అని ఊరుకుంటే..." పసిగాడో విద్యార్థి నాయకుడు— ఆపేర ఉదయమే రేజర్‌తో షేవ్ చేసుకోడం చేతగాక సగంతెగిన మీసాన్ని పూర్తిగా గీసేసుకున్న పీరుడు.

"దుమకోకపోతే ఉరేసుకు చావండి. పెద్ద పెళ్ళాళ్ళు బయల్దేరారు దేశానికి."

"యింగో మాటలు తిన్నగా రానీ"

తిన్నగానే వస్తున్నాయి నీకేం పెళ్లి కన్నా!"

"ఎడిశావేళ నోర్మూర్కో తాలా చెయ్యి తీసేదాకా అలా వుంటావు"

ఆ మాట వినగానే శైలజ అవతారం మారింది ఇప్పుడు శైలజకి అర్థం అయింది కాదు– పార్వతి కాదు – మహిషాసురమర్దని!

వ్రయుత్నం వాడివేపు తిరిగింది

"కాలు ఊపితే [illegible] చూస్తాను. కిమాన్ మీలో మగాడెవడైనా ఉంటే రండి!"

ఆమె పిలుపు ఎవరికీ వినబడలేదు ఆమె సవాలు ఎవరూ పట్టించుకోలేదు

"మేమేం మగాళ్లమని చెప్పామా యేమిటి? ఏదో అంతా అలా అంటుంటే కావాలనుకున్నాంగాని..." అన్నట్టు నెలవుల పెట్టి నిలబడ్డాడు

అంతకన్నా ఏం చేస్తారు? అందమైన అమ్మాయి కన్ను గీటితే వెంటపడతారు. పవిత్రతే హ్రాతులు [illegible] చదివిన సెక్స్ పుస్తకాల్లో [illegible] తనుగానూ, ఆ హీరోని ప్రేమించిన హీరోయిన్ ఈమె గానూ తలపోసి — ఎన్నిరేవులకైనా వ్రయ్త పడని కురికీ ఆలోచనలు చేస్తారు కాని — యిలా అడిగితే ఏం చెయ్యగలరు? ప్రత్తి మంగా బ్రతగలరు కానీ నిజాయితీగా మాత్రం బ్రతకలేరు.

మంటమీద నుంచి వచ్చే వేడితో చలి కాచుకుంటారు కానీ అందులో దూకడం వాళ్ళకు సాధ్యంకాదు.

ఆమె ఏదో అంటుంది.

అంతలో నేను అక్కడికి చేరాను. నన్ను చూసాక కుర్రాళ్లు కొంత తగ్గారు.

"అదికాదు గురూ" అంటూ మొదలు పెట్టి "అంత మాటంటుందా! చిత్తగించవలెను భవదీయులు" వరకూ చెప్పారు —

నేను వచ్చాక సరిహారి వాళ్ళా కలగజేసుకున్నారు. మొత్తానికి అప్పటికా గొడవ

సిస్టర్ల పరివారిని వాళ్ళను పంపేశాము.

ఆ రాత్రి నాకు నిద్రలేదు. ఇందుకా శైలజకు యింత పాపులారిటీ అనుకున్నాను.

* *

మర్నాడు ఉదయమే లేచి లెక్చరర్ కృష్ణమూర్తి గారింటికెళ్ళి జరిగింది చెప్పాను. ఆయన మా ఫేమిలీ ఫ్రెండు. మళ్ళీ ఏమైనా గొడవ జరుగుతుందేమోనని నా సందేహం చెప్పాను.

"ఏం ఫర్వాలేదు చూద్దాం!" అన్నారు ఆయన.

కాలేజికి వెళ్ళేసరికి నానా గోలగా ఉంది.

"ఆడవాళ్ళ అహంకారం నశించాలి!"

"మగవాళ్ళకి రక్షణ — ఏర్పరచాలి!"

"శైలజా — డౌన్ డౌన్!"

ఇలాంటి స్లోగన్లతో కాలేజీ దద్దరిల్లి పోతోంది. లెక్చరర్స్ అంతా స్టాఫ్ రూమ్ బయట నిలబడి ఏదో సమాలోచన చేస్తున్నారు. మధ్య మధ్యలో ఒకో కుర్రాణ్ణి ప్రసాదరావునీ, నారాయణరెడ్డినీ పిలిచి ఏవో అడుగుతున్నారు. వాళ్ళు చెప్పినవన్నీ తనకు మాత్రమే అర్థమైనట్టు పోజు పెట్టి రెండో లెక్చరరుకి చెబుతున్నాడో లెక్చరరు.

"రైటే గురూ. చెయ్యాల్సిందే. అప్పుడు గాని దానికి బుద్ధిరాదు!"

"మొన్నటికి మొన్న అలాగే. మన పైడిబాబుగాడు లేడూ. వాడేదో అన్నాడని బస్టాండ్ దగ్గర చెప్పుతో కొట్టిందట!"

"అన్నట్టు మన ప్రెసిడెంటేడీ?"

"ప్రిన్సిపాల్‌తో మాట్లాడ్డాని కెళ్ళాడు."

ఇలా విద్యార్థుల గుంపులు లోపలికెళ్ళే విద్యార్థుల్ని వెళ్ళనివ్వకుండా విద్యార్థుల సంఘాలు.

ఇంతలో జరగబోయే మూడో ప్రపంచ యుద్ధం సడన్‌గా ఆగిపోయినట్టు చటుక్కున నిశ్శబ్దం.

అంతలోనే ఎండిపోయిన ఆకులు మండి

# బుల్లి బుల్లి యిచిత్రాలు

—రంధి సోమరాజు

వున్న వొక్క— కనకాంబరం సరా
వొంటిని బిగుతుగా సుట్టుకోని
అదేరంగు జాకేటు
కప్పుజాడీమిద కట్టబడి తొడ్గిసి
గుప్పెడు పూలెట్టి
నోకం యెర్రెత్తిసచ్చే యెర్రటి బొట్టెట్టి
కల్లసివర్లదాక కాటుక సాగదీ
తెల్లనీ పల్లు ఎర్రనీ పెదేలు
నల్లనీ కల్లు యీదినే అద్దంగ సూపిత్తే
సిన్నది కూతంత పిచ్చిది
మాసిన గుడ్డల్లో ముడ్సుకపోయిన
మొగుదెనకాల
సినేమా కల్లతో పొడుగాటిజడ
మా రుసిగా వూపుకుంటు
సెంగు సెంగున అడుగులేత్తూ
ఎల్తావుంటె
సూసి సూసి వొల్లు జివ్వుమనిపోయి
దాని ప్రక్కనున్నోడ్ని తార్పుడుగాడనుకోని
అడిగేసినాడో గుంటడు
'యెంత కిరా' యని
'యింతకిరా' యెదవా అని వొక్క-టుచ్చుకోని
నక్రీన యింటికెల్లిపోనాడు పెల్లాన్ని
తోలుకోని
అదేదో సోకులెరగని సచ్చోడు
యీ ఎదవమొకానికి సినేమా ఓగంటూడాను
అని యేడ్సేటి సిట్టితల్లిని
ఆ రాత్రి సిదగ్గొట్టిత్తూ
ఆ బొంగరాల జాకెట్టు కసిదీర సింపేసినాడు.

పోతున్నట్టు "శైలజ – శైలజ" అన్న గుసగుసలు

దూరంగా విద్యార్థినుల గుంపు దగ్గర శైలజ ఏదో మాట్లాడుతోంది.

"వెళ్ళనివ్వడం లేదు" అన్నారు వాళ్ళు.

"ఎవళ్ళు? ఈ పూలా? పాలోమీ ..." అంది శైలజ ఆమె వచ్చింది. కొత్తల్లుణ్ణి చూడగానే తెరుచుకునే అత్తారింటి తలుపుల్లా విడిపోయింది విద్యార్థి యూనియన్ ఆ పిల్లలెను పూర్తయిన వెంటనే ఆటోమేటిక్ డోర్సులాగా – చీలిన విద్యార్థులు మళ్ళీ కమ్మేస్తున్నారు.

శైలజ ఈ గుంపుకి దూరంగా క్లాసులోకి వెళుతోంది. లెక్చరర్లు – మౌనంగా – ఇరవయ్యో శతాబ్దపు చైతన్యానికి ఆశ్చర్యపడుతున్న ఆదిమవాసుల్లా ఉన్నారు

ఆమె దూరంకాగానే విద్యార్థుల్లో మళ్ళీ కలకలం – "శైలజా – డౌన్ డౌన్" అంటూ (దగ్గరగా ఉన్నప్పుడు అంటే మళ్ళీ కొడుతుందని భయం కాబోలు!).

అంతలోనే నాఖర్మ కాలిపోయి - గత సాయంత్రం గొడవలో ఉన్న కుర్రాడొకడు అక్కడేకేసి, నన్నుచూసి మిగిలిన వాళ్ళకు చెప్పాడు. దాంతో ఆ మహా సమూహం నామీద విరుచుకు పడింది

"ఒరేయ్. నువ్వొకడివి విట్నెస్ ఉండాలి, నిన్న అదికూసిన కూతలన్నీ చెప్పాలి అని" నాతో చెప్పి, పక్కనేఉన్న మరో విద్యార్థికేసితిరిగి "ఒరేయ్ పంతులూ! వీణ్ణి కేంటీన్‌లోకి తీసికెళ్ళి కాఫీ టిఫిన్లు కొట్టించు!" అన్నాడు నారాయణరెడ్డి నేను కదలలేదు.

"అసలే సంగతి తెలియకుండా ఏమిటి దంతా -" అన్నాను.

"అదేరా – నిన్న సాయంత్రం శైలజ మనవాణ్ణికొట్టి నామీద ఉమ్మేసిందిగదా దాని గురించి ఎపోలజీ చెప్పించాలి" అన్నాడు నారాయణరెడ్డి.

నాకు ఒళ్ళు మండింది.

"ఒరేయ్ అనవసరంగా స్ట్రయికులు చేసి దానికున్న విలువ పాడు చెయ్యకండి నిన్న బంతి ఆ అమ్మాయిమీద వెయ్యడం మనది తప్పు. పైగా మనం కొంచెం ఎక్కువగా బిహేవ్ చేశాం. అందువల్ల యిప్పుడింత మంచి పనిగా తోచడంలేదు!" అనేశాను.

దాంతో మళ్ళీ గొడవ లేచింది.

"చూశారా మగ విద్యార్థి సోదరులారా! ఈ విధంగా మనలో మనమే వైరుధ్యాలుండడం వల్లనే ఈ ఆడపిల్లలకి యింత లోకువైపోయాం. మనం ఇకనుంచైనా ఇటువంటి అవమానాలు జరక్కుండా ఉండాలంటే - మగవాళ్ళను కూడా మొదటి తరగతి పౌరులుగా గుర్తించాలి!" అన్నాడొకడు.

మళ్ళీ గొడవ!

"పురుష గౌరవాలు రక్షించే బాధ్యత – ప్రభుత్వం వహించాలి!"

"ఆడవాళ్ళు–డౌన్! డౌన్!"

"నారాయణరెడ్డి, ప్రసాదరావులు – వర్థిల్లాలి." గొడవ – అరుపులు – పిచ్చి కేకలు.

నాకు తలనొప్పిగా ఉంది. ఇంతలో ప్రెసిడెంటు వచ్చాడు ప్రిన్సిపాల్ రూంలోంచి. బొడ్డు కొయ్యబోయి ముక్కు కోసిన మంత్రసానిలాగ:

మురికి పేటలో సినిమాబండిని చుట్టేసే పిల్లల్లాగ విద్యార్థులు వాణ్ణి చుట్టుముట్టారు

"నోయూజ్! ప్రిన్సిపాల్ గారు ఎక్సెప్ట్ చెయ్యడంలేదు. లాస్టియర్లోసారి ఈ వెధవలిద్దరూ ఆ అమ్మాయి వేడిపించి ఎపోలజీ రాశారు – ఇకపై యిటువంటి గొడవలేం జరిగినా ఆ అమ్మాయి మామీద తీసుకునే సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులం – అని! ఇప్పుడా అమ్మాయి

లీగల్ గా ప్రొవైడవుతుందట!" — ప్రెసిడెంటుగారి ఉపన్యాసానంతరం రెండు సోడాలు తెచ్చి ముఖంమీద జల్లేదాకా నారాయణరెడ్డీ ప్రసాదరావూ స్పృహలోకి రాలేదు వచ్చాక ఘొల్లుమన్నారు స్ట్రయిక్ ఇలా అధ్వాన్నమైందే అని ఏడిచారు

అసలు కారణం అది కాదనీ — సమ్మె చెయ్యడం కోసం విద్యార్థులకు ఇప్పించిన కాఫీ, టిఫిన్ల తాలూకు హోటల్ బిల్లు దండగ కావడంవల్లనే వాళ్ళేడ్చారనీ అభిజ్ఞవర్గాల వార్త!)

ఆ రోజు ఇక క్లాసులు జరగలేదు ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు ఆ మర్నాడు ఆదివారం — కాలేజీ లేదు సమ్మె ద్వారా సాధించలేకపోయిన విద్యార్థులు ఇతరత్రా వాళ్ళ అన్నయ్యలూ బాబయ్యల దగ్గరకెళ్ళి యూనివర్సిటీలో అబ్బాయిలు అమ్మాయిల వేడిపించే ఉపాయాలు తెలుసుకుని సిద్ధంగా ఉన్నారు అంతలో శైలజ వస్తోంది

శైలజ — చాల ప్రశాంతంగా — హేమంత ఋతువులో తెల్లవారీ తెల్లవారని చీకటిలా ఉంది ఆపైన కురిసిన మంచులా తెల్లటి బట్టలు

ఇప్పుడామె నా కంటికి పొడుగ్గా కనపడ్డం లేదు—చాలా ఉన్నతంగా కనిపిస్తోంది!

హిమాలయం పొడుగనగలమా, అది దాని ఔన్నత్యం. శైలజా అంతే!

ఇంకా లెక్చరర్ రాలేదు సౌభాగ్యలక్ష్మి, వీణా రుక్మిణి ఆదిగాగల చెలీ పరివృతయై శైలజ క్లాసులోకి వస్తోంది

అంతలో మా నానిగాడు చటుక్కున లేచాడు శైలజ పొడుగవడంవల్ల గుమ్మం తలకి తగలవచ్చుననీ, ఆ ఘాతుకచర్య చూడలేననీ వాడి రసిక హృదయం ఏడిసిందట!

అందుకని—"తలతగులుతుంది జాగ్రత్త!" అన్నాడు.

"ఉన్నవాళ్ళకి ఎప్పుడూ తగులుతూనే ఉంటుంది నీలాగ లేనివాళ్ళకి మా గొడవెందుకు?" అంది శైలజ ఘొల్లుమంది క్లాసు చాలాకొద్ది తేడాతో లాటరీలో ప్రయిజు తప్పిపోయినవాళ్లా ముఖంపెట్టుకుని కూర్చున్నాడు నానిగాడు

క్వార్టర్లీ ఎగ్జామ్స్ అయిపోయాయి.

* * *

కాకినాడలో పాలిటెక్నిక్ కోర్సు చదువుతున్న మా చెల్లాయి రాజకుమారి సెలవులకు ఇంటికి వచ్చింది చెల్లాయికి చెప్పాను శైలజ గురించి ఆ అమ్మాయి తనకు బాగా ఫ్రెండట! చెల్లాయి వచ్చిందని తెలిసి ఒకరోజు శైలజ మా యింటి కొచ్చింది. చెల్లాయి నన్ను పరిచయం చేసింది తెలుసునంది శైలజ

ఫస్ట్ టెర్మ్ సెలవులైపోయాయి తిరిగి కాలేజీలు

ఓ కుర్రాడు కాలేజీలో అందరికీ పేరు పెట్టేవాడు వాడు శైలజ ప్రవర్తనకి కించిత్ అబ్బురపడి హావురా అని ఆమెకేసి చూస్తూ ముక్కుమీద వేలుంచుకోబోయి కంగారులో ఆ వేలు ముక్కులో పెట్టేసుకుని మర్నాడు ఆమె కాలేజీ కొచ్చేసరికల్లా ఓ పేరు ఆలోచించి కూర్చున్నాడు వాడి దౌర్భాగ్యంకొద్దీ ఆ ఉదయం శైలజ కాలేజీకి రాలేదు మధ్యాహ్నం వాడికన్నా ముందొచ్చేసింది వాడికి అవకాశం చిక్కలేదు కాని ఆ సాయంత్రం అసెంబ్లీ హాల్లో స్టూడెంట్స్ మీటింగ్ ఉండటంతో ఈ పెదమనిషి హాల్ దగ్గర రెడీగా నిలబడ్డాడు

శైలజా ఇంకా ఆడపిల్లలూ వస్తున్నారు. గుమ్మం దగ్గర పెద్దమనిషి గొంతు సవరించుకున్నాడు

శైలజ నవ్వుకుంది.

"శిఖండిగారికి స్వాగతం" అన్నాడు

మెల్లగా ఆమె లోపలికి వస్తుంటే

"భీష్ముల వారు జాగ్రత్తగా ఉండడం మంచిది" అంటూ సీరియస్‌గా లోపలి కొచ్చింది శైలజ.

అసెంబ్లీ హాలంతా "హాయ్ హాయ్" అంది

శిఖండి పేరెలా ఉన్నా భీష్ముడి పేరు మాత్రం ఆ అభాగ్యుడికి స్థిరపడి పోయింది.

రోజులు నడుస్తున్నాయి హాఫ్ ఇయర్లీ ముందు శైలజ ఏవో నోట్సులు కావాలని తీసికెళ్ళింది నా దగ్గర్నుంచి మా మధ్య సాన్నిహిత్యం పెరిగింది.

* *

పబ్లిక్ రాసేశాం శెలవులు చెల్లాయి కూడా వచ్చింది అప్పుడప్పుడు శైలజ మా యింటికి వస్తూపోతూ వుంది. ఈ సంగతి తెలిసిన నారాయణరెడ్డి ప్రసాదరావు మా యింటికి రాబోయారు నేనే కట్ చేశాను

వాళ్ళేవేవో అన్నారు

"సాన్లేరా — నీ ఇంటి దగ్గర కాకపోతే మరో చోట — అది దొరక్క పోతుందా?" అన్నారు

చెల్లాయి పుట్టినరోజు వచ్చింది ఆవేళ మే — ఇరవై అయిదు ఇంటిదగ్గర చెల్లాయి బర్త్ డే పార్టీ ఉదయం అందరికీ చెప్పి వచ్చాను సాయంత్రం పార్టీకి రమ్మని.

సాయంత్రం—కిళ్ళీలు కట్టిద్దామని బజారు కొచ్చాను కిళ్ళీకొట్టు కడ్డంగా పెద్ద గొడవ. సైకిలు ఆపాను.

శైలజా — నారాయణరెడ్డి — ప్రసాదరావు! ప్రసాదరావు శైలజ చెయ్యిపట్టుకుని లాగాడట, ఆమె వాడి గూబలో మిట్టపల్లాలు సరిచెయ్యడం — వాళ్ళు తిరగబడడం — జనం పోగవడం జరిగింది, వాళ్ళు నోటికొచ్చినట్లల్లా అన్నారు. ఈమె తిట్టింది. వాళ్ళిద్దరూ తగ్గడంలేదు. నేను ప్రసాదరావుని

## యస్వీకి అశ్రుతర్పణం

— టి. వాణీరంగారావు

ఎంత నిర్దయుడివి నువ్వు
నిండా పూసిన చెట్టున
ఒక్క పూవుకూడా లేకుండా
రాల్చి మోడు జేద్దామనా?
ఒక్కో పూవునే నిపూజకు
లాక్కుంటున్నావు
ఎన్నో సుమాలు పూస్తాయి
అన్నీ నీదాకా చేరవట
అన్నిటికన్న మిన్న అనుకుంటే
నువ్వే దరిచేర్చుకుంటావట
ఇది న్యాయంకాదు
నీవు రావాలనుకుంటే
ఎన్నింటినైనా సృష్టించుకోగలవు
మాకాశక్తి లేదుగా
అందుకే కొన్నింటినైనా
మాకు వదిలిపెట్టు
ఇప్పుడు నీవు లాక్కున్నావే
ఆ పూవుమీద
ఎన్ని ఆశలు పెట్టుకున్నామనీ!
ఎంత పరిమళం కోరుకున్నామనీ
ఆ సుగంధాన్ని
మనసారా ఆఘ్రాణించకుండానే
మా దగ్గరనుండి శాశ్వతంగా
లాక్కున్నావు ఇది న్యాయమా?

వెనక్కి లాగాను వాడు నాతో ఘర్షణ పడ బోతే తెలివిగా తప్పించి వాణ్ణి పంపేశాను; ఆమె వణికిపోతోంది

"అయినా ఆడమాతురిట్టా బరితెగించ కూడదు"

"ఆఁ ఆళ్ళ పనేదేటిలెద్దూ — అంటి కుర్రెదవలే అంత"

"అహాఁహాఁ ఆ మాటంటే ఎలా? ఈ ఆడపిల్లలు మాత్రం, తిన్నగా వుంటున్నా రేమిటి?"

"మా బాగా చెప్పావు ఈళ్ళు నీతిమాలినోళ్ళు కాబట్టే ఆకుర్రోళ్ళు అట్టాచేస్తున్నారు"

శైలజ అపర కాళి అయింది అంత సేపూ పనీపాటా లేని జనం ఉచితంగా చేస్తున్న వ్యాఖ్యానాలపై ఒక్కసారిగా విరుచుకుపడింది.

"చెప్పు నీ చెల్లెలి నెవ్వరైనా పట్టుకు లాగితే అది నీతి మాలిందేనా? ఏం — మీకు ఆడపడుచులు లేరా?" అంటే ఛడా మడా దులిపేసింది వాళ్ళ నోళ్ళు మళ్ళీ లేవ లేదు నేను పూసంగా యింటికి వచ్చేశాను

శైలజ కోసం ఆరుగంటలదాకా చూశాం రాలేదు పార్టీ అయిపోయింది అంతవరకూ శైలజ గురించి చెల్లాయికి చెప్పడమా మానడమా అని ఆలోచిస్తున్నాము. ఇంక ఉండబట్టలేక బజార్లో జరిగింది చెప్పేశాను ఆలస్యంగా చెప్పినందుకు ఆడపడుచు వాయనం అందుకుని, గబగబా చెల్లాయితో కలసి శైలజ ఇంటికెళ్ళాము

శైలజ ఒక్కర్తే ఉంది అంతా సినిమా కెళ్ళారట — తను పార్టీ కెడతానని చెప్పిందట

శైలజ ఒంటరిగా లేదు. ఆమెకు తోడుగా కావల్సినన్ని కన్నీళ్ళున్నాయి.

అగ్నులు కురిసిన కళ్ళలో — అనురాగం పంచిన కళ్ళలో — నీళ్ళు! కన్నీళ్ళు!

రంగూ, వాసనలేని నీళ్ళు! పల్లమే కాని ఎత్తెరగని నీళ్ళు! ఉచ్చరించే నీళ్ళు! విడి పడే అనుబంధాలకి పెద్ద చిహ్నం కన్నీళ్ళు!

చెల్లాయి కౌగిలించింది ఆమె చెల్లాయి ఒడిలో తలపెట్టుకొని ఏడుస్తోంది,

నాకు ఏం మాట్లాడాలో తెలియటంలేదు.

"చూడు శైలజా — నువ్వే యిలా బాధ పడితే ఇక మామూలు స్త్రీల సంగతేంటి చెప్పు!" అన్నాను

"నీకు తెలియదు ఆడది పుట్టటం కన్నా అడవిలో మాను పుట్టడం నయం. ప్రతివారికీ లోకువే మా బతుకు మొగాళ్ళైన వెలుబిచ్చినా పేడిదైనా ప్రద్దవుతుంది. చన్నీరు పడినా బద్దలవుతుంది మా బతుకులో అంతే తిరగబడితే ఇలా అంటారు. నోరు మూసుకుపోతే తేలుకుట్టిన దొంగ అంటారు ఎలా చూసినా మాకు రక్షణ లేదు"

"పొంగుతున్నావు శైలజా నెయ్యి మంది వెధవలు తిట్టుకోవచ్చు కానీ సంస్కారవంతులు కొందరైనా నిన్ను [illegible]స్తారు అమాయకమైన ఆడపిల్లల భవిష్యత్తులో ఈనాటి నీ ప్రవర్తన ఓ పెద్ద అండ—"

"భవిష్యత్తు సంగతి ఎలాగున్నా ఇప్పటి నా బాధ?" — శైలజ గొంతు చాలా వింతగా ధ్వనించింది.

"ఇకనుంచి నీకే బాధా రాదు. నేనున్నాను. సరేనా నాకు చెల్లాయెంతో నువ్వూ అంతే. మళ్ళీ ఏదైనా గొడవ జరిగితే నేను చూస్తాను" అన్నాను

"నువ్వలా అంటావని నాకు తెలుసు. నువ్వేకాదు లోకాన ఏడుపు చూసిన ఎవరైనా ఏదో ఒకటంటారు కాని ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు!"

ఇంటికి వచ్చానన్న మాటే కాని నిద్ర పట్టడంలేదు శైలజ అంతరంగంలోంచి పొంగిన 'లావా' ఆలోచనల్ని చుట్టుముట్టి సుళ్ళు తిరుగుతోంది!

★